ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమివ్వాలి

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

పెద్దపల్లి, ఆగస్టు9: ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమివ్వాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్, జే అరుణ శ్రీతో ప్రజవాణి నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, వివిద ప్రాంతాల అర్జీదారలు తదితరులు పాల్గొన్నారు.

పెచ్చులు ఊడుతున్న పట్టించుకోరా?

పెద్దపల్లిలోని బాలుర ఎస్సీ కళాశాల హాస్టల్ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి పెచ్చులు ఊడిపడుతున్నాయని సంబంధిత అధికారులు పట్టించుకోవటం లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. బాలుర ఎస్సీ కళాశాల హాస్టల్‌కు నూతన భవనం ఏర్పాటు చేయాలని కోరుతూ కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఈ నెల 6న ఓ విద్యార్థి జ్వరంతో బాధపడుతూ హాస్టల్‌లో విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో స్లాబ్ పై పెచ్చులు ఊడి కింద పడుతుండగా గమనించి ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నాడని వివరించారు. వర్షం కురిసినప్పుడు వరద, మురికి నీరు గదుల్లోకి వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331762

RETIRED POLICE SUB INSPECTOR (SI) కావలెను.
యాడ్ ఏజెన్సీ కోసం సబ్ ఇన్‌స్పెక్టర్ ర్యాంకులో రిటైర్డ్ పోలీసు అధికారిని కన్సల్టెంట్‌గా నియమించుకోడానికి వెతుకుతున్నాము. నెలవారీ వేతనం నెలకు రూ. 30,000/- నెలలో 10 రోజులు మాత్రమే పని దినాలు.
వివరాల కోసం సంప్రదించండి
Suryodaya Colony Near Kamineni Hospital, LB Nagar Hyderabad-500074
Cell: 8499000333
You Can Also Send your Details to hrsribalajiads@gmail.com

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

జూలపల్లి, సెప్టెంబర్ 9 : జూలపల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు బొంగాని నవ్య, గుంటి అనూష, మల్లారపు శృతి రాష్ట్రస్థాయి జూనియర్ బేస్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 8న గోదావరిఖని లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి పోటీల్లో ఈ ముగ్గురు ప్రతిభ చూపారు. ఈ నెల 14 నుంచి 16 దాకా నిర్మల్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. హెచ్ఎం సరస్వతి, పీడీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

ఆన్‌లైన్‌లో వేలం

పెద్దపల్లి, సెప్టెంబర్9: పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో నిర్మించిన 15 షాపులను అద్దె ప్రాతిపదికన కేటాయించేందుకు ఈనెల 21న ఆన్‌లైన్ వేలం వేయనున్నట్లు ఉన్నత శ్రేణి కార్యదర్శి దేవరాజు పృథ్వీరాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 15షట్లర్లలో ఎస్సీలకు 2, ఎస్టీలకు 1, బీసీలకు 4, జనరల్ 8 రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని వెల్లడించారు. ఆన్‌లైన్ వేలంలో పాల్గొనేవారు ఈ నెల 16లోపు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో రూ. 3వేలు (నాన్ రిఫండబుల్) డీడీ చెల్లించి దరఖాస్తు పొందవచ్చనని సూచించారు. దరఖాస్తుతో పాటు ఉన్నత శ్రేణి కార్యదర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ పెద్దపల్లి పేరు మీద దరవత్తు రూ. 50 వేలు డీడీ తీసి ఈనెల 19న సాయంత్రం 5గంటల లోపు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో సమర్పించాలన్నారు.

సభ్యత్వంలో ముందుండాలి

పెద్దపల్లి టౌన్, సెప్టెంబర్ 9: పెద్దపల్లిలోని అమర్‌చంద్ కల్యాణ మండపంలో మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి కోరారు. పెద్దపల్లిలోని బీజేపీ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడారు. సభ్యత్వ నమోదుకు బీజేపీ సీనియర్ నాయకులు, శక్తి కేంద్రాల ఇంచార్జీలు, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

పెద్దపల్లి టౌన్, సెప్టెంబర్9: పట్టణంలోని సుభాష్‌నగర్ పాత తెల్ల కల్లు దుకాణం పక్కన ఉన్న డ్రైనేజీని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని దళిత లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొంకూరి కైలాసం కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి వినతిప్రతం అందజేశారు. ఈ సందర్భంగా కైలాసం మాట్లాడుతూ గతంలో తెల్ల కల్లు దుకాణం పక్కన 22 ఫీట్లు ఉన్నా డ్రైనేజీని కొంత మంది ఆక్రమణదారులు స్థలాన్ని ఆక్రమించడం ద్వారా పట్టణంలో కురిసిన వర్షానికి డ్రైనేజీ నుండి నీరు వెల్లడంలేదని దీని ద్వారా పోలీస్‌స్టేషన్‌లోకి వరద నీరు ధికంగా చేరుతుందని పోలీస్‌స్టేషన్ రోడ్డు నుండి ప్రయాణించే వాహనదారులకు, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.

సామాజిక, రాజకీయ చైతన్యానికి కాళోజీ కృషి

కలెక్టరేట్‌లో కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు

పెద్దపల్లి, సెప్టెంబర్9: ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన కాళోజీ కృషి మరువలేనిదని జిల్లా అదనపు కలెక్టర్లు జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్, అరుణ శ్రీ అన్నారు. తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్‌లో కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు నిర్వహించారు. కాళోజీ చిత్ర పటానికి అదనపు కలెక్టర్లు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, సామాజిక సమస్యలపై నిర్మోహమాటంగా, నిక్కచ్చిగా స్పందించే వ్యక్తిత్వం కాళోజీది అన్నారు. సత్యాగ్రహ మహోద్యమంలో పాల్గొని పిన్న వయసులోనే జైలు జీవితం గడిపారని, విద్యార్థి దశ నుండే నిజాం ప్రభుత్వం నిషేదాజ్ఞలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప నాయకుడు కాళోజీ అని కొనియాడారు. జిల్లా అధికారులు పాల్గొన్నారు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఆకుల వెంకటేశ్, కౌన్సిలర్లు, అధికారులు కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కౌన్సిలర్లు కార్యాలయ అధికారులు, సిబ్బంది

జూలపల్లి, సెప్టెంబర్ 9 :మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు, కార్యాలయాల్లో కాళోజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ భాషా దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. ఇక్కడ తహసీల్దార్ స్వర్ణ, ఎంపీడీవో పద్మజ, ఎంపీవో అనిల్‌రెడ్డి, కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్,సెప్టెంబర్ 9 : స్థానిక తహసీల్ కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ శంకర్, ఆర్ఐలు అజీమ్, రాజేందర్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

పెద్దపల్లి రూరల్, సెప్టెంబర్ 9: మూలసాల జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కాళోచిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ సమాజం చైతన్యం చెందాలని ఆశించి కష్టజీవుల పక్షం వహించి కవిత్వం, కథలు, వ్యాసాలు, న్నో రచనలు చేసిన గొప్ప కవి కాలోజీ నారాయణరావు అని ఆయప తెలంగాణకు అందించిన సేవలను కొనియాడారు.ఇక్కడ దబ్బెట రాములు, బైరి రమణయ్య, అంకటి సంజీవ్, లోకిని సదానందం, మానుపాటి రాజయ్య, పాల్గొన్నారు.

ఓదెల, సెప్టెంబర్ 9: కొలనూర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో కాళోజీ జయంతి వేడుకలు జరిపారు. తెలంగాణ భాషా దినోత్సవం ప్రాధాన్యత, కాళోజీ నారాయణ గురించి విద్యార్థులకు వివరించారు. భాషోపాధ్యాయులు జ్యోతి, శ్రీనివాస్‌లను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం నిట్టూరి యేసుదాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మంథని, సెప్టెంబర్9: ముంథని మున్సిపల్ కార్యాయంలో ప్రజాకవి కాలోజీ నారాయణ రావు చిత్రపటానికి చైర్ పర్సన్ పెంద్రు రమా సురేశ్ రెడ్డి పూల మాలవేసి నివాళులర్పించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సీపతి బాణయ్య, కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, కౌన్సిలర్ వేముల లక్ష్మి –సమ్మయ్య , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

ముత్తారం, సెప్టెంబర్ 9: మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రజా కవి కాళోజీ నారాయణ రావు జయంతి, తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. డాక్టర్ అమరేందర్ రావు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జీఎల్ఎన్ రావు కాళోజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఇక్కడ వైద్య సిబ్బంది, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ జంగపల్లి రాజేశం, విద్యార్థులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్, సెప్టెంబర్ 9 : మండలకేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ భాష, యాసలోని మాధుర్యాన్ని తన రచనలతో ఎలుగెత్తి చాటాడని కొనియాడారు. ఎంపీడీవో లలిత, తహసీల్దార్ వాసంతి, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోల్‌సిటీ, సెప్టెంబర్ 9: తెలంగాణ యాసకు పురుడుపోసిన ప్రజాకవి కాళోజీ నారాయణ రావు అని రామగుండం కార్పొరేషన్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ అన్నారు. పద్మవిభూషణ్, ప్రజాకవి కాళోజీ జయంతిని పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అనారోగ్యం తాళ లేక ఒకరి ఆత్మహత్య

ధర్మారం,సెప్టెంబర్ 9: నంది మేడారానికి చెందిన గోనె మల్లేశం (45) అనారోగ్య సమస్యలు భరించలేక ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ శీలం లక్ష్మణ్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మల్లేశం గ్రామంలో చేనేత వృత్తి పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కాగా ఏడాదిన్నర నుంచి మల్లేశం కడుపు నొప్పి, వృషణాల నొప్పితో బాధపడుతున్నాడు. పలు దవాఖానల్లో చికిత్స చేయించుకున్నా నొప్పి తీవ్రత తగ్గలేదు. చికిత్సకు డబ్బులు ఖర్చయ్యాయి. ఆర్థిక ఇబ్బందులు ఎదురవడంతో సోమవారం ఉదయం ఇంట్లోని రేకుల షెడ్డుకు తువ్వాలతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుని భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు.

తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్ర

రామగిరి, సెప్టెంబర్ 9: తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే డిమాండ్‌తో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన చైతన్య యాత్ర ఆదివారం రాత్రి రామగిరి మండలానికి చేరుకుంది. సెంటినరీకాలనీలోని అమరుల స్తూపం వద్ద వాల్‌పోస్టర్ విడుదల చేశారు. ఉద్యమకారుడు అమరుడు బుద్ధి సత్యనారాయణ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కోరుకంటి ఆనంద్, పోతు జ్యోతిరెడ్డి, జిల్లా నాయకులు గుండేటి ఐలయ్య, కళాధర్ రెడ్డి, నూనె రాజేశం, బత్తుల శంకర్ పాల్గొన్నారు.

ఐటిఐలో అప్రెంటీషిప్ మేళా..

పెద్దపల్లి కమాన్, సెప్టెంబర్ 9 : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ కళాశాలల్లో ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, వెల్డర్, టర్నర్, మెషినిస్టు, మెకానిక్ డీజిల్, మెకానిక్ మోటార్ వెహికిల్, ఎలక్ట్రానిక్ మెకానిక్, కోపా ట్రేడ్ పూర్తి చేసిన అభ్యర్థులకు సోమవారం పెద్దపల్లి ఐటీఐలో ప్రధానమంత్రి అప్రెంటీషిప్ మేళా నిర్వహించారు. మేళాలో కంపెనీలు పాల్గొన్నాయి. ఉషా ఎలక్ట్రానిక్, టాటా ఏరోస్పేస్, ఏంటార్ టెక్నాలజీస్, వరుణ్ మోటార్స్, ఆదర్శ మోటార్స్, రాణే ఇంజిన్ వాల్వ్, ఐటీసీ టెక్నాలజీస్ (హైదరాబాద్, కరీంనగర్) కంపెనీలు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్/కన్వీనర్ బుసిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఇందులో 226 మంది అభ్యర్థులు పాల్గొనగా, 126 మంది ఎంపికైనట్లు వివరించారు. అభ్యర్థులు ఆయా కంపెనీల్లో అంప్రెటీస్ శిక్షణ తీసుకుని సర్టిఫికెట్ పొందాలని అన్నారు.

జాతీయ నంది అవార్డుకు ఎంపిక

మంథని, సెప్టెంబర్9: మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు అధ్యాపకుడు డాక్టర్ ఓర్సు రాయలింగు జాతీయ నంది అవార్డుకు ఎంపికయ్యారు. కాళోజీ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ నేషనల్ సోషల్ సర్వీసెస్ ఆర్గనైజేషన్ ఆఫ్ న్యూ ఢిల్లీ, తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అందిస్తున్న జాతీయ నంది అవార్డుకు ఎంపికైనట్లు ఆ సంస్థ జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాహితి, సేవా రంగాలలో కృషి చేస్తున్నందుకుగాను ఈనెల 15న విజయవాడలో బాలోత్సవ్ భవన్‌లో ఈ పురస్కారాన్ని అందించనున్నట్లు పేర్కొన్నారు.

పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

సుల్తానాబాద్, సెప్టెంబర్ 9 : ఆంగన్‌వాడి సెంటర్లలో పిల్లలందరికీ పౌష్టికాహారం అందించాలని వైద్యాధికారి అనుదీప్ సూచించారు. గర్రెపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు ఎత్తు, బరువు, రక్తహీనత పరీక్షలు చేశారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ సౌందర్య, వెంకట్‌రెడ్డి, జమునారాణి, స్వరూపరాణి, స్వర్ణలత, ఆశా స్వప్న తదితరులున్నారు.

బాధ్యతల స్వీకరణ

సుల్తానాబాద్, సెప్టెంబర్ 9 : సుల్తానాబాద్ ఆర్ఐగా వినోద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి ఆర్ఐ స్వాతిని రామగుండంకు, అక్కడ పనిచేస్తున్న వినోద్‌ను సుల్తానాబాద్‌కు బదిలీ చేశారు.

మల్లన్న ఆలయ ఆవరణలో బైక్ చోరీ

ఓదెల, సెప్టెంబర్ 9: ఓదెల మల్లికార్జునస్వామి ఆలయ ఆవరణలోని ఓ బైక్‌ను ఆదివారం గుర్తు తెలియని వ్యక్తి చోరీ చేశాడు. ఆలయ పాలకవర్గ సభ్యుడు కనికిరెడ్డి సతీశ్ తన బైక్‌ను ఆలయ ఆవరణలో పెట్టి ఆలయంలోకి వెళ్లాడు, తిరిగి వచ్చే సరికి బైక్ కనిపించలేదు. సీసీ పుటేజీలో బైక్ చోరీ జరినట్లు రికార్డులు ఉన్నాయి.

'ఆర్ఎఫ్‌సీఎల్'తో పొంచి ఉన్న ముప్పు

కోల్‌సిటీ, సెప్టెంబర్ 9: ఆర్ఎఫ్‌సీఎల్ నుంచి రెండు రోజుల క్రితం గుట్టు చప్పుడు గాకుండా విషపూరిత రసాయనాలను పైపులైను ద్వారా గోదావరిలోకి, మురికి కాలువలోకి వదిలారని, త్రుటిలో ప్రజల ప్రాణాలకు పెనుప్రమాదం తప్పిందని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్, ఏఐటీయూసీ కాంట్రాక్ట్ విభాగం గౌరవ అధ్యక్షుడు ఎంఏ గౌస్ పేర్కొన్నారు. ఈమేరకు ఆ సంఘటనపై సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆర్ఎఫ్‌సీఎల్ నుంచి అత్యంత విషపూరిత రసాయనాలను నేరుగా ప్రధాన మున్సిపల్ మురుగు నీటి కాలువలోకి వదలడంతో గోదావరిఖని విఠల్‌నగర్, ఫైవింక్లయిన్, 7 ఎల్ఈపీ డివిజన్ ప్రజలు వాటి ప్రభావానికిలోనై అతలాకుతలం అయ్యారని పేర్కొన్నారు.

భర్త ఆస్తిలో వాటా కోసం.. అంత్యక్రియలు అడ్డుకున్న భార్య

మంథని రూరల్, సెప్టెంబర్9: మంథని మండలంలోని విలోచవరం గ్రామానికి చెందిన సురేశ్ మూడు రోజుల క్రితం హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అక్కడ పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని దహన సంస్కారాల కోసం మంథని గోదావరి తీరానికి కుటుంబ సభ్యులు తీసుకువచ్చారు. ఇంతలోనే తనకు కొడుకు ఉన్నాడని, భర్త ఆస్తిలో తనకు వాటా ఇవ్వాలంటూ దహన సంస్కారాలు చేయకుండా మృతుని భార్య సంధ్య అడ్డుకున్నారు. దాదాపు ఏడాది కాలంగా భార్యాభర్తల మధ్య వివాదంతో ఉండడంతో వారిద్దరూ వేర్వేరుగా ఉంటున్నారు. సంధ్య ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకు మంథని గోదావరి ఒడ్డునే సురేశ్ మృతదేహంతో కుటుంబ సభ్యులతో కలిసి అక్కడే ఉన్నారు. సమాచారం అందుకున్న మంథని ఎస్ఐ రమేశ్ జోక్యం చేసుకొని మృతుడి భార్యతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. అనంతరం కుటుంబ సభ్యులు సురేశ్ మృతదేహానికి దహన సంస్కారాలు చేశారు.

భోజన వసతి ప్రారంభం

గోదావరిఖని, సెప్టెంబర్ 9: ఆర్జీ–1 ఏరియా ఓసీపీ5 క్యాంటీన్‌లో భోజన సదుపాయాన్ని ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ సోమవారం ప్రారంభించారు. క్యాంటీన్‌ను కార్మికులు వినియోగించుకోవాలని కోరారు. ఇక్కడ ఏఐటీయూసీ గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, పీవో చంద్రశేఖర్, సీఎంవోఏఐ ఉపాధ్యక్షుడు పోనుగోటి శ్రీనివాస్, ఎస్‌వోఎం రమేశ్ బాబు, పిట్ సెక్రటరీ గుర్రం ప్రభుదాస్, వైఎస్ ప్రెసిడెంట్ మాదన మహేశ్ ఉన్నారు.

ఓసీపీ 5ను సందర్శించిన జీఎం

జీడీకే ఓసీపీ5ను ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ సందర్శించారు. వ్యూ పాయింట్ నుంచి ఓసీపీ స్థితిగతులను తెలుసుకున్న జీఎం వార్షిక ఉత్పత్తి లక్ష్యం చేధించడానికి సూచనలు చేశారు. ఇక్కడ ప్రాజెక్టు ఆఫీసర్ చంద్రశేఖర్, స్టాట్యూటరీ మేనేజర్ రమేశ్ బాబు, యాక్టింగ్ మేనేజర్ పీ శ్రీనివాస్, సర్వే ఆఫీసర్ చంద్రమౌళి, గంధం రాములు, రవికుమార్ ఉన్నారు.

నేత్రదానం

ఫర్టిలైజర్‌సిటీ, సెప్టెంబర్ 9: నగరపాలక సంస్థ పరిధి లక్ష్మీపురానికి చెందిన తాటికొండ రాజయ్య(85) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి బూర్ల శ్రీనివాస్ నేత్రదానంపై కుటుంబ సభ్యులకు అగాహన కల్పించగా అంగీకారం తెలిపారు. ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ సతీశ్ సహకారంతో నేత్రాలను సేకరించి హైదారాబాద్‌కు తరలించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్, ప్రధానకార్యదర్శి లింగమూర్తి అభినందన పత్రం అందజేశారు.

విద్యుత్ బకాయిలు చెల్లించాలి

యైటింక్లయిన్‌కాలనీ, సెప్టెంబర్ 9 : రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యానికి బాకీ ఉన్న విద్యుత్, బొగ్గు బకాయిలను వెంటనే చెల్లించాలని బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య కోరారు. ఆర్జీ–2 పరిధిలోని ఓసీపీ–3 బేస్ వర్క్‌షాప్‌లో సోమవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం సింగరేణి నుంచి రాష్ట్ర అవసరాలకు విద్యుత్, బొగ్గు తీసుకొని వేల కోట్ల రూపాయలు ఇవ్వడం లేదని గుర్తు చేశారు. యాజమాన్యం బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్ కార్మికుల డిసిగ్నేషన్ మార్చి గౌరవ ప్రదమైన హోదా ఇవ్వాలన్నారు. నాయకులు వై సారంగపాణి, వడ్డేపల్లి కుమారస్వామి, గట్టు శ్రీనివాస్, పొన్నమనేని వేణుగోపాల్‌రావు, మాదాసు రవీందర్, ప్రమోద్, రౌతు రమేశ్, నూతి శ్రీమన్నారాయణ, దరావత్ తిరుపతి, మామిడి స్వామి, మినుగు సంతోష్, లింగనాయక్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

ధర్మారం,సెప్టెంబర్9: ఉపాధ్యాయ ఉద్యోగులకు సంబంధించిన అన్ని రకాల పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు ముస్కుల సునీల్ రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని పలు పాఠశాలల్లో ఆయన సోమవారం సంఘం సభ్యత్వ నమోదు చేపట్టారు. నాయకులు నూతి మల్లయ్య, గడ్డం దశరథరెడ్డి, వనపర్తి అంజన్న, హెచ్ఎంలు నరేందర్ రావు,చెన్నారెడ్డి, తిరుపతి,రజనీ ప్రియదర్శిని, రామన్, పద్మజ, ప్రకాష్ రెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు,

విశ్వభారతి టీచర్లకు గైడ్స్ కెప్టెన్ సర్టిఫికెట్లు

జ్యోతినగర్, సెప్టెంబర్ 9: ఎన్టీపీసీలోని విశ్వభారతి హైస్కూల్ ఉపాధ్యాయులు సునీత, నితిశలు గైడ్ కెప్టెన్లుగా సర్టిఫికెట్లు అందుకున్నారు. హైదరాబాద్‌లోని భారత్ స్కౌట్స్‌అండ్‌గైడ్స్ ప్రధాన కార్యాలయంలో వారం పాటు గైడ్స్ కెప్టెన్ శిక్షణ పూర్తి చేసుకోవడంతో క్యాంపు ఆఫీసర్ వెంకటలక్ష్మి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ మేరకు సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ బంధారపు యాదగిరిగౌడ్ వారిని అభినందించారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

ఓదెల, సెప్టెంబర్ 9: పేదల సంక్షేమమే ధ్యేయమని ఎమ్మెల్యే విజయరమణారావు తెలిపారు. కొలనూర్‌లో రోడ్డు వెడల్పు పనులను అధికారులు, గ్రామస్తులతో కలిసి సోమవారం సమీక్ష జరిపారు. గ్రామంలో రోడ్డు నిర్మాణం ప్రజల అభిప్రాయం మేరకు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అలాగే గ్రామంలో శివాలయం పునర్నిర్మాణానికి అన్ని విధాల సహాయ, సహకారాలు అందిస్తానన్నారు. కమ్యూనిటీ హాళ్లకు నిధులు మంజూరు చేయించనున్నట్లు తెలిపారు. ఓదెలలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలకు వెళ్లే రోడ్డు నిర్మాణానికి హామీని ఇచ్చారు. సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, నాయకులు మూల ప్రేంసాగర్‌రెడ్డి, గోపు నారాయణరెడ్డి, బైరి రవిగౌడ్, చింతిరెడ్డి విజయేందర్‌రెడ్డి, గుండేటి మధు, ఢిల్లీ శంకర్, దొడ్డె శంకర్, పర్శ రమేశ్, సామ రాజేందర్, బొంగాని రాజయ్య, కుంచం మల్లయ్య, దొడ్డె స్వామి, మహేందర్, చినస్వామి, బోడకుంట శంకర్, సంతోష్ పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

పెద్దపల్లి, సెప్టెంబర్9: రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన జిల్లా ఉపాధ్యాయులను కలెక్టరేట్‌లో కలెక్టర్ కోయ శ్రీహర్ష అభినందించి సత్కరించారు. సర్వేపల్లి జయంతిని పురస్కరించుకొని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈనెల 5న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఎన్టీపీసీ జెడ్పీహెచ్ఎస్ జ్యోతినగర్ ఎస్ఏ (బయో సైన్) గూళ్ళ అంజన్ కుమార్, బ్రాహ్మణపల్లి జెడ్పీ హెచ్ఎస్ ఎస్ఏ(సోషల్) మార రమేష్‌లను కలెక్టర్ అభినందించారు. డీఈవో మాధవి, ఏఎంవో డాక్టర్ పీఎం షేక్ ఉన్నారు.

గర్భిణులకు పురుడు పోసిన 108 సిబ్బంది

పెద్దపల్లి కమాన్,సెప్టెంబర్ 9 : తుర్కలమద్దికుంటకు చెందిన కలవేన శారదకు సోమవారం పురిటి నొప్పులు రాగా, కుటుంబ సభ్యులు వెంటనే 108కు సమాచారం